# పెద్దోడు

— పెద్దింటి అశోక్ కుమార్

పోస్ట్‌మ్యాన్ కేక వినగానే ఆతృతగా బయటకువచ్చాడు లింగం. సంతకం తీసుకుని ఒక కవరును అందించి వెళ్లిపోయాడు అతడు. ఆ కవరు తన కొడుకు వద్దనుండి వచ్చిందని గుర్తించాడు. విప్పిచూశాడు. యాభైవేల చెక్కుతోపాటు ఉత్తరం కనిపించింది. తను క్షేమమని, ఇప్పట్లో రావడం కుదరదని రాసాడు ప్రభాకర్. డబ్బులెక్క తనకు రాయాల్సిన అవసరంలేదని అందరు సంతోషంగా ఉంటే తనకు అదేచాలని రాసాడు. చెల్లెలిపెళ్లి చేసినందుకు సంతోషంగా ఉందని, తమ్ముళ్లిద్దరిని బాగా చదివించాలని కూడా ఉంది. మొన్ననే చెల్లె పెళ్లి అయింది కాబట్టి ఖర్చులుంటాయని, అందుకే తన స్నేహితులదగ్గర అడిగి డబ్బు పంపిస్తున్నానని, అప్పులుంటే తీర్చేయాలని రాసాడు.



"ఏంటిది...కొడుకు దగ్గర్నుంచి కారటొచ్చిందా" అంటూ ఇంట్లోంచి బయటకు వచ్చింది దేవవ్వ. 'అవును' అంటూ ఉత్తరాన్ని మడిచి జేబులో పెట్టుకోబోయాడు లింగం.

"గట్ల లోపల పెట్టుకుంటున్న వేంది...? సదువు" అన్నది దేవవ్వ. అక్కడే ఇద్దరు కొడుకులు, కొత్తల్లుడు, కూతురు ఉన్నారు. అల్లుడు చనువుగా మామ చేతుల్లోంచి ఉత్తరం తీసుకుని చదవడం మొదలెట్టాడు. పేరు పేరునా గుర్తుచేశాక చెల్లెలి పెళ్లికి తానులేనని బాధపడవద్దని, పెళ్లి ఘనంగా జరపాలని, కట్నకానుకలు, లాంఛనాల వద్ద ఏమాత్రం వెనక్కిపోకూడదని, బావగారు ఏది అడిగినా కాదనకూడదని, డబ్బుకు వెనకాడకూడదని, తమ్ముళ్లను పెద్దచదువులు చదివించాలని, అందరు ఒక స్థాయికివచ్చాక గానీ తాను తిరిగి రానని అందులో రాశాడు. ఏవైనా వస్తువులు అవసరముంటే రాయమని, ఇండియా వచ్చేవారితో పంపిస్తానని ఉంది అందులో.

ఉత్తరం చదివాక కొత్తల్లుడి పెదాలపై నవ్వు మెరిసింది. రెయిబాన్ గ్లాసెస్ పంపించమని భార్యచేత ఉత్తరం వ్రాయించాలనుకున్నాడు. తమ్ముళ్లు, చెల్లె అప్పటికప్పుడే తమ కోర్కెల లిస్ట్‌ను బయటపెట్టారు. లింగం మనసు మరోసారి బాధతో మూల్గింది. "వీళ్లకు ఇప్పుడు యాదికస్తుండు. ఇంతదాకా ఎవరైనా యాది జేసారా" అనుకున్నాడు.

"అన్న మస్కట్ పోయి ఐదేండ్లు అయితుంది. ఒక్కసారన్నా బట్టలు పంపించలేదు. ఒక్కొక్కల్లయితే టేపురికార్డులు, కెమెరాలు పంపిస్తరు" రెండవ కొడుకు అన్నాడు.

"టీషర్టులు జీన్‌ప్యాంటులు అక్కడ మంచిగుంటయట. అన్నను పంపియ్యమనాలె" మూడవ కొడుకు అన్నాడు.

లింగం మనసు కుతకుతలాడింది. చెక్కును భద్రంగా దాచిపెట్టాడు. దేవవ్వ అందరిమాటలు మౌనంగా వింటుంది.

లింగం పెద్దకొడుకు ప్రభాకర్. పదవతరగతి వరకు చదువుకున్నాడు. ఆస్తిపాస్తులేంలేకపోవడంతో అంతటితో చదువు ఆపేసి ఏదైనా నేర్చుకోమన్నాడు లింగం. ప్రభాకర్ టైలర్‌పని నేర్చుకోవాలనుకున్నాడు. వెంటనే టైలర్‌వద్ద చేరాడు. రెండేండ్లలో పనిపూర్తిగా నేర్చుకుని వేరుగా దుకాణం పెట్టుకున్నాడు. అప్పుడే చెల్లెలు మంగ పదవతరగతి ఫేలయింది. తమ్ముళ్లిద్దరు చదువుతున్నారు. వారిని బాగా చదివించాలని అనుకునేవాడు ప్రభాకర్. కూతురు పెళ్లి గురించి తల్లిదండ్రులు ఆందోళనపడటం గమనించాడు. గల్ఫ్ వెళ్లి డబ్బుబాగా సంపాదించి చెల్లెలి పెళ్లి ఘనంగా చెయ్యాలని, తమ్ముళ్లకు చదువు చెప్పించాలని కలలుగనేవాడు.

తెలిసిన ఏజెంట్ దగ్గర పాస్‌పోర్ట్ పెట్టాడు. ఆరునెలల్లోనే విసా వచ్చింది. ముందుగా వారించినా తర్వాత ఒప్పుకున్నాడు లింగం. అంతకుముందు లింగం కూడా నాలుగేండ్లు గల్ఫ్‌లో ఉండివచ్చాడు. అక్కడి పద్ధతులన్నీ చెప్పి ప్లేన్ ఎక్కించాడు.

మంచి కంపెనీలో పనిదొరికింది ప్రభాకర్‌కి. నెలకు పదివేలపైనే ఉంది జీతం. డబ్బు ఆరునెలలకొకసారి పంపించడం మొదలెట్టాడు. ఏడాదికే కంపెనీ మూతపడింది. అక్కడినుండి మరోచోటికి పారిపోయాడు ప్రభాకర్. వేరే కంపెనీలో పనికొరకు ప్రయత్నం చేశాడు. ముస్లింలకు తప్ప వేరేవారికి విసాలు దొరకడంలేదు. ఇండియాలో ఉన్న మిత్రుల సహాయంతో ముస్లిం పేరుమీద పాస్‌పోర్ట్ తెప్పించుకుని పేరు మార్చుకుని మరో కంపెనీలో పని చూసుకున్నాడు. అందులోకూడా జీతం బాగానేఉంది.

ఏడాదిలో బాకీలన్నీ తీరిపోయి డబ్బు నిలువకు వచ్చింది. మరో ఏడాది ఆగి లక్ష రూపాయలు జమ అయ్యాక కూతురు పెండ్లి చేయాలని చూశాడు. ఉద్యోగం ఉన్న వ్యక్తిని తప్ప పెండ్లి చేసుకోనని పట్టు

బట్టింది మంగ. ప్రభాకర్ కూడా చెల్లెలికి మంచి సంబంధం చూడాలని రాశాడు.

అది తన తాహతుకుమించిన పనిఅని తెలుసు లింగంకు. కొడుకు డబ్బు పంపిస్తున్నాడు కాబట్టి సరిపోయింది. లేకుంటే ఉద్యోగస్థుడికిచ్చి ఎలా పెళ్లిచేసేవాడు అనుకున్నాడు. చేతిలో డబ్బుంది కాబట్టి మంగ ఈ కోరిక కోరింది. తిండికే తిప్పలుపడుతుంటే ఈ కోరిక కోరేదేనా అనుకున్నాడు. రెండేండ్లాగి కొంత అప్పుచేసి నాలుగులక్షల కట్నమిచ్చి కూతురు కోరికప్రకారం ఉద్యోగస్థుడికిచ్చి పెండ్లి చేశాడు.

రెండవకొడుకు టి.టి.సి పూర్తిచేసి డిగ్రీ పూర్తిచేశాడు. మూడవవాడు టి.టి.సి పూర్తిచేశాడు.

"యాభైవేల చెక్కుకూడా పంపినట్టున్నాడు గదా!" అల్లుడిమాటలతో తేరుకుని అవునన్నట్టు తలూపాడు లింగం.

"నాన్నా... నాకసలు టి.టి.సి ఇష్టంలేదు. బలవంతంగా చేయించావు. నేను లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుని మెడిసిన్‌కి ప్రిపేర్‌అవుతా. నన్ను గుంటూరు కాలేజీలో చేర్పించు" చిన్నవాడు అన్నాడు తండ్రితో. ఆ మాటలు ఏడాది క్రితంనుంచి అంటూనే ఉన్నాడతడు.

"నేను ఎం.బి.ఏ.లో చేరుతా. నాకు పి.జి. ఇష్టంలేదు. డొనేషన్ కట్టాలి" రెండవ వాడన్నాడు. ఏమనుకుందోకాని కూతురుకూడా నోరువిప్పింది.

"నాన్నా...స్కూటర్ లేకపోతే ఇబ్బందిగా ఉంది. మనకు ఇప్పుడు ఎలాగూ అప్పుల్లేవు గదా! చెక్కు డ్రా చేయగానే స్కూటర్ కొనివ్వు. అన్నకు నేను లెటర్ రాస్తా" గారాలుపోతూ అన్నది.

లింగం విస్తుపోయి చూస్తుండిపోయాడు. భర్తవైపు, పిల్లలవైపు మార్చి మార్చి చూసింది దేవవ్వ. ఇదంతా ఈ చెక్కుమహిమ. డబ్బు కనిపించగానే వీరికి ఏవేవో గుర్తుకొస్తున్నాయి అనుకున్నాడు లింగం.

"ఏంది మామయ్యా! అట్ల బీరిపోయిండ్రు" అల్లుడి పిలుపుతో ఉల్కిపడ్డాడు లింగం. కళ్లముందు పెద్దకొడుకు ప్రభాకర్ మెదిలాడు. కన్నవారికి ఊరికి దూరమై ఐదేండ్లు కావొస్తుంది. ఏంతింటున్నాడో ఎలా ఉంటున్నాడో! రెక్కలుముక్కలు చేసుకుని డబ్బు పంపిస్తున్నాడు. లింగంకు కళ్లలో నీళ్లు తిరిగాయి. ఒక్కసారిగా తన గతం గుర్తుకొచ్చింది.

★ ★ ★

లింగం వృత్తి వ్యవసాయమే అయినా భూమి ఎక్కువగా లేదు. లింగం ఐదవ తరగతి వరకు చదివాడు. కొన్నిరోజులు పశువుల కాపరిగా ఉన్నాడు. కొన్నిరోజులు బొంబాయి వెళ్లి కూలీపని చేశాడు. కొన్నిరోజులు తండ్రివెంట వ్యవసాయం చేశాడు. రైతుల భూముల్ని కౌలుకు తీసుకొనిదున్నాడు. అదే ఏడాది పెళ్లయింది. వీరి ఆర్థికస్థితిని గమనించి ఏజెంట్‌కు డబ్బుకట్టి లింగంను మస్కట్ పంపించింది అత్త. ఐదేండ్లున్నాడు లింగం. డబ్బు బాగానే సంపాదించాడు. అత్తగారిచ్చిన బాకీ తీర్చాడు. తన చెల్లెలిపెళ్లి చేశాడు. తమ్ముడికి ఉద్యోగం దొరికింది. మూడెకరాల పొలం బావి, కరెంటుమోటారు కొన్నాక ఇంటికివచ్చాడు. తమ్ముడు ఎవరికీ చెప్పకుండానే ఎవరో అమ్మాయిని పెళ్లిచేసుకుని కరీంనగర్‌లో స్థిరపడిపోయాడు. తల్లిదండ్రులు ముసలివారైపోయారు. వారితో మూడెకరాల భూమిని సాగు చేసుకుంటూ ఇంటివద్దే ఉండిపోయాడు లింగం.

రెండేండ్లు గడవకుండానే తమ్ముడు ఆస్తిలో వాటా కోరాడు. తండ్రి చిన్న కొడుకును మందలించాడు. అయినా అతడు మనసు మార్చుకోలేదు. "ఆ భూమి వాడి కష్టార్జితం. అందులో నీకు హక్కులేదు. వాడు కష్టపడి నిన్ను చదివించాడు. వాడే దేశం పోకపోతే నువ్వు ఎవ్వలదగ్గరనన్న జీతముండువు. నువు తింటున్న తిండి, కడుతున్న బట్ట వాడు కష్టపడితే వచ్చినవేరా! నువ్వేమన్న ఐదుపైసలమాలు 'ఇగో అన్నా తీసుకో' అని ఇచ్చినావురా!" అన్నాడు తండ్రి.

ఇలాగైతే లాభంలేదని ఊరిలో పెద్దమనుషులని కలిసాడు. లింగం అంటే గిట్టనివారు అతడికి వ్యతిరేకంగా ప్రచారం చేయడం మొదలెట్టారు. నలుగురిచేత చెప్పించుకోవడం ఇష్టంలేదు లింగంకు. వెంటనే భూమిలో అరభాగం, ఇంటిలో అరభాగం పంచిఇచ్చాడు. ఇల్లు చిన్నగా ఉండటంతో లింగంనే తీసుకొమ్మని కొంత డబ్బుమాత్రం చెల్లించాలని చెప్పారు పెద్దలు. లింగం అలాగే చేశాడు. పొలాన్ని మాత్రం తానే కౌలుకు తీసుకున్నాడు లింగం.

రెండేండ్లు గడిచాయి. తమ్ముడు కరీంనగర్‌లో ఇల్లు కట్టుకున్నాడు. అప్పు అయిందని పొలం అమ్ముతానన్నాడు. అప్పటికే వర్షాలులేవు. రెండు పంటలు బీడుగానే ఉంది భూమి. బావిలో ఉన్న నీటితో తన భాగంలో మాత్రమే పంట పండించుకున్నాడు లింగం. పొలం కొనడానికి డబ్బుల్లేవు. అదే విషయాన్ని తమ్ముడికి చెప్పి ఏడాదిలోపు డబ్బు పూర్తిగా చెల్లిస్తానని వడ్డీకి కాగితం రాసిస్తానని చెప్పాడు.

తమ్ముడు ఒప్పుకోలేదు. తనకు నగదు కావాలన్నాడు. అలా చెల్లించకపోతే పక్కవారికి అమ్ముకుంటానన్నాడు. చేసేదిలేక అమ్ముకోమన్నాడు లింగం.

"ఒరేయ్... ఆ పొలం నిజంగా వాడి పైసతో కొన్నదేరా! వాడు మంచివాడు కాబట్టి నీకు పాలు ఇచ్చాడు. అంతటితో ఆగిపోకుండా ఇప్పుడు పొలం పక్కవాడికి అమ్ముతావురా! అది పక్కవాడికి అమ్మితే ఏం జరుగుతుందో తెలుసా? కష్టమంటే ఏమిటో నీకు తెలియదు కాబట్టి ఆ విషయాలేవీ తెలియవు.

పొలం కొన్న పక్కవాడు బోర్‌వేస్తాడు. వాళ్ళు బోర్‌వేస్తే బావి ఎండిపోతుంది. పది వేలు పెట్టి అన్న కూడా బోర్ వేయాల్సివస్తది. అందులో నీరుపడితే మరో ఇరవై వేలు పెట్టి మోటార్ తేవాలి. లేదు నీరుపడలేద

## విలన్ అవతారమెత్తిన హీరో సయూఫ్



హీరోలు ఎల్లకాలం హీరోలుగా ప్రజల అభిమానం పొందకపోతే తమ రూట్ మార్చి తెరమీద కనిపిస్తూ ఉండాలని ప్రయత్నాలు చేస్తూఉంటారు. ఆ కోవలో చాలా మంది హీరోలు విలన్లుగా మారారు. తాజాగా సయూఫ్ అలీ ఖాన్ ఈ జాబితాలో చేరాడు. నిన్న మొన్నటి వరకు హీరోగా ఓ వెలుగు వెలిగిన సయూఫ్ ప్రేక్షకుల ఆదరణను అంతగా అందుకోలేక పోయాడు. అతని భార్య అమృతా సింగ్ కూడా తన భర్త హీరోగా కొనసాగాలని ఎన్నో ప్రయత్నాలు చేసింది కానీ అవేవీ అంతగా ఫలించలేదు. చివరికి హృతిక్‌రోషన్, ఈశాదేవల్ జంటగా నటిస్తున్న 'న తుమ్ జానే న హమ్' చిత్రంలో సయూఫ్ ఖల్‌నాయక్, అంటే విలన్‌గా నటిస్తున్నాడు. అది చాలక చిత్రంలో తన పాత్ర హృతిక్ రోషన్ పాత్రతో సమానమైనదేనని జనంలో ప్రచారం చేసుకుంటున్నాడట. ఈ దారిలోనే సంజయ్‌కపూర్ తన సొంత చిత్రం 'సోచ్' లో పొడవాటి గడ్డం గల విలన్‌పాత్రను పోషిస్తున్నట్టు తెలిసింది. ఎలాగూ పరిశ్రమలో విలన్లు కూడా కరువైయ్యారు కాబట్టి వీరి రొట్టె విరిగి నేతిలో పడుతుందేమో వేచి చూడాలి.

నుకో నిన్ను చదివించి, ఇంతవాడిని చేసినందుకు వాడింత ఎండ్రిన్ తాగాలి. ఓరేయ్... తమ్ముడిని చదివిస్తే బాగుపడతాడనుకున్నాడు కానీ ఇలా బ్రతుకును కడతేరుస్తాడనుకోలేదురా వాడు. పామును పాలుపోసి పెంచినట్టయిందిరా" అన్నాడు తండ్రి ఏడుస్తూ.

అతడు మనసు మార్చుకోలేదు. తనకు డబ్బు అవసరం ఉందని అందుకే అమ్ముతున్నానని మాత్రం చెప్పాడు. లింగం పరిస్థితి చూస్తుంటే జాలివేస్తుంది తండ్రికి. అందుకే చిన్నకొడుకును బ్రతిమాలుతున్నట్లుగా అన్నాడు.

"చిన్నోడా! అన్న తండ్రెనుక తండ్రిరా! డబ్బు అవసరముంటే నువ్వు ఎట్లనన్న తింపుకోగలవు. యాడాదిలోపు మిత్తితో ఇస్తనంటుండుగదరా! ఒక్క యాడాది ఓపిక పట్టు. నీకు కోపమొస్తే కట్టెతోని కొట్టు గాని పొట్ట మీద కొట్టకురా! వాడి బతుకుమీద దెబ్బగొడితే పిల్లల గోస తగులుతదిరా!".

పక్కవాళ్ళు చెప్పుడు మాటలువిని తండ్రి మాట వినలేదు. పొలం పక్కవారికే అమ్మేసి డబ్బు తీసుకుని వెళ్ళిపోయాడు. పొలం కొన్న వ్యక్తి లింగం బావి పక్కనే రెండువందల ఫీట్ల బోర్ వేశాడు. రెండు రోజుల్లో బావిలోని ఊటంతా బోర్‌లోకి దిగిపోయింది. తను కూడా బోర్ వేద్దామంటే లింగం చేతిలో డబ్బులేదు. కలుపుకువచ్చిన పైరు ఎండిపోయింది. వ్యవసాయం మీద మనసు విరిగిపోయింది లింగంకు. వెంటనే తనవంతు పొలం కూడా అమ్మేశాడు. మళ్ళీ గల్ఫ్ వెళ్లాలని ప్రయత్నించాడు. డబ్బు బాగానే ఖర్చయింది. వీసా మాత్రం దొరకలేదు. మూడెకరాల రైతు లింగం రైతుకూలీగా మిగిలిపోయాడు. తను మస్కట్ వెళ్ళకముందుకంటే హీనంగా మారిపోయిందిప్పుడు పరిస్థితి.

కొన్ని రోజులకు పెద్దకొడుకు మస్కట్ వెళ్ళాడు. డబ్బు పంపిస్తున్నాడు. ఆ డబ్బుతోనే కూతురు పెళ్ళయింది. కొడుకుల చదువులయ్యాయి.

★ ★ ★

"వాళ్ళు ఏదో మాట్లాడుతున్నారు. నువ్వేమో బెల్లంకొట్టిన రాయిలెక్క ఉన్నవు. ఔననవు కాదనవేందీ!" అడిగింది దేవవ్వ. కొత్తల్లుడు ఏమిటని అడిగినా అతడు మౌనంగా ఉండిపోవడంతో విసుగ్గా అనిపించింది. అల్లుడు ఏమన్న అనుకున్నాడేమోనని భయంగా ఉందామెకు. అదే క్షణంలో భర్త కళ్ళల్లోని తడిని కూడా చూసింది దేవవ్వ. వెంటనే కంగారుగా అడిగింది.

"ఏందయ్యా! ఏమైంది. కొడుకుయాదికచ్చిండా...?"

"కొడుకుకాదే... నా తమ్ముడు యాదికచ్చిండు. మా నాయిన యాదికచ్చిండు. నేను మస్కట్ పోయి సంపాయించిన డబ్బు యాదికచ్చింది" నువ్వూ నేనూ పిల్లలూ ఉపాసం ఉన్న రోజులు యాదికచ్చినయి" బాధగా అన్నాడు.



అతడి మనసులో ఏముందో అర్థమైపోయింది దేవవ్వకు. ఆమె కళ్ళు కూడా చెమ్మగిల్లాయి. పిల్లలు ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు. తండ్రి ఏమంటున్నాడో వారికి అర్థం కాలేదు. అల్లుడు మామగారిచ్చే స్కూటర్‌ను ఊహించుకుంటూ గంభీరంగా కూర్చున్నాడు. తమ చదువు గురించి తండ్రి ఏం చెప్పడంలేదని గుర్రుగా చూస్తున్నారు పిల్లలు.

కూతురుమాత్రం అప్పుడే పెద్దరికం వచ్చిన దానిలా అన్నది.

"ఏమిటినాన్నా... స్కూటర్ అని అడగంగనే గట్లయితివి. ఇయ్యకపోతే ఇయ్యకపోతివి తియ్యి. అన్నగట్లరాసిండు గదా అని అడిగిన. నేనే బెంక్ నెంబర్ తీసి అన్నకు పంపి పైసలు పంపుమంట. నేను అడిగితే కాదంటాడా".

కొడుకులిద్దరూ తండ్రివైపు ఉత్కంఠగా చూస్తున్నారు. తమ చదువుకయ్యే డబ్బు ఎక్కడ అక్క ఎగరేసుకుపోతుందోనని వారికి బాధ కలిగింది. లింగం గబగబా లోపలికి వెళ్ళి పాస్‌బుక్‌తో వచ్చాడు. అల్లుడు, కూతురు, కొడుకు, అన్న ధ్యాసలేదిప్పుడు. పెద్ద కొడుకే కళ్ళముందు మెదులుతున్నాడు. పాస్‌బుక్‌ను కొడుక్కిచ్చి ఎంత పంపింది లెక్క వేయమన్నాడు. డ్రా చేసిన డబ్బును లెక్కచేసి 'ఐదులక్షల ఇరవై అయిదువేలు' అని చెప్పాడు. 'బ్యాంక్‌లో బ్యాలెన్స్ ఎంత ఉంద'ని అడిగాడు లింగం. 'ఆరువందల డెబ్బైఆరు' అని చెప్పాడు.

"చూశారా! మీ కొరకు ఖర్చు చేసిన పైస ఐదులక్షల ఇరవై అయిదువేలు. ఐదేండ్లు వెట్టిచాకిరీ చేసి అడ్డమైనోనికి గులాంగిరి చేస్తే వాడికి మిగిలింది ఆరువందల డెబ్బై. మీరిద్దరు టీచర్ ట్రెయినింగ్ చేసారు. ఇయ్యాల కాకపోయినా రేపైనా ఉద్యోగం చేస్తారు. నీకు ఉద్యోగస్థుడైన భర్త ఉన్నాడు. ఎవరికీ ఎదురు చూడకుండా బతకగలవు. వాడిగతేంటని ఒక్కసారి ఆలోచించారా! రేప్పొద్దునవాడు ఇక్కడికివస్తే తెల్లారి నుంచే మిషిని కుడితే తప్ప కడుపులకు రాదు. నాకు బదులియ్యిండ్రి, అప్పు ఇయ్యిండ్రి అని మీ ఇండ్లపొంటివస్తే మీరిస్తారా! వాడిని దగ్గరికి రానిస్తారా! చేతిలో డబ్బులేదని తెలిసాక వాడి మొహం చూస్తారా!

ఇప్పటినుండి వాడి డబ్బు వాడిపేరు మీదనే వేస్తాను. ఇప్పటికే మీకు చాలా ఖర్చు చేశాను. చదువుకోవాలనుకున్నవారు ప్రైవేట్ స్కూల్లో పనిచేస్తూ చదువుకోండ్రి. కాదంటే ఊర్కోండ్రి. నీకు ఇవ్వాల్సిందంతా ఇచ్చాను. ఇంటికి పెద్దోడుగా నేను కూడా చిన్నప్పుడు చాలా బరువు మోశాను. నామూలంగా పైకి వచ్చిన వారెవరూ నావైపు కన్నెత్తి చూడలేదు. ఇరవైఏళ్ళ క్రితం మాతండ్రి కూడా నాలాంటి నిర్ణయం తీసుకుని ఉంటే చిన్నతనంలో మీరు ఆకలి కడుపుల్తో పడుకునే వారేకాదు" అంటూ నీరసంగా కుర్చీలో కూర్చున్నాడు లింగం.

చిన్నకొడుకు కస్సుబుస్సు లాడుతూ వెళ్ళిపోయాడు. రెండవవాడు తండ్రి వైపు కోపంగా చూశాడు. కూతురు మొహం చిన్నబుచ్చుకుంది. అల్లుడు ముభావంగా లేచి బట్టలు వేసుకున్నాడు. ఎంత వారించినా వినకుండా అప్పటికప్పుడు తయారై తన భార్యతోసహా వెళ్ళిపోయాడు.

"ఏంటిది...? నీ కియ్యాల్ల ఏమైంది. పండుగ పండుగోలె లేకుండా జేస్తివి. అట్లనకపోతే ఏమాయె. వాళ్ళందరూ అలిగిపోయిరి" దిగులుగా అంది దేవవ్వ.

"పోతే పోనీయే. వాళ్ళు ఎటుపోయినా మంచిగనే బతుకుతరు. పెద్దోడే ఎట్ల బతుకుతడు ఆలోచించు. ఇట్ల ఖర్చుపెట్టుకుంటపోతే ఇంక పదేండ్లయినా ఖర్చులు పెరుగుతయిగని తగ్గయి. మనబతుకు ఎట్లయిందో ఒక్కసారి నువ్వు ఆలోచనజేయి...

దేవవ్వలో దిగులు మాయమైంది. భర్త మాటల్లో నిజమున్నదనిపించింది. దుమ్ముపట్టిన పెద్దోడి ఫోటోను కొంగుతో తుడిచి ముద్దుపెట్టుకుంది.